3వ పాఠం ఏప్రిల్ 9-15

# కయీను మరియు అతని వారసత్వము

సబ్బాతు మధ్యాహ్నము ఏప్రిల్ 9

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది 4; హెబ్రీ 11:4; మీకా 6:7; యెష 1:11; 1కొరింథీ 10:13; 1యోహా 3:12; ఆది 6:1-5.**

**కంఠతవచనం : "నీవు సత్క్రియ చేసిన యెడల తలనెత్తుకొనవా? సత్క్రియ చేయని యెడల వాకిట పాపము పొంచియుండును. నీ యెడల దానికి వాంఛ కలుగును. నీవు దానిని ఏలుదువనెను" (ఆది 4:7).**

ఆదికాండములోని వివరణ ప్రకారము ఆదామవ్వలు పాపములో పడిన వెంటనే వారు ఏదెను తోట నుండి వెళ్ళ గొట్టబడిన తరువాత వారికి పిల్లలు పుట్టడము మరియు మరణము సంభవించుట, ఇవన్నియు కూడా దేవుని యొక్క ప్రవచనముల యొక్క నెరవేర్పుగా జరిగిపోయినవి. ఆదికాండము 3, 4 అధ్యాయములు ఒకదానితో మరొకటి పోలియున్నట్లు కన్పించుచున్నవి. వాటిలో పేర్కొనబడిన అనేక విషయాలు సాధారణమైన ఇతివృత్తము కలిగినవై సామాన్యమైన మాటలలో వివరించబడినవి. పాపమును గూర్చిన వివరణ (ఆది 3:6-8ను ఆది 4:8తో పోల్చి చూడుడి) భూమి (ఆదామవ్వ శపించబడుట) (ఆది 3:17ను 4:11తో పోల్చుడి. వెళ్ళగొట్టబడుట (ఆది 3:24ను 4:12,16తో పోల్చుడి).

ఈ రెండు అధ్యాయాలలో సమాంతరముగా ఉన్న విషయాలు అనగా ప్రవచనాలు మరియు సూచనల యొక్క నెరవేర్పును గురించి ఆదామవ్వలు పతనమైన తరువాత దేవుడు వారికి ఇచ్చినవే. ఆదాము ఏదెను తోట నుండి వెడలగొట్టబడిన తరువాత అతనికి మొదటిగా ఒక నిరీక్షణ కలిగినది. ఆదామవ్వకు ఒక కుమారుడు జన్మించాడు. హవ్వ ఆ కుమారుని చూచుకొని ఆమెకివ్వబడిన మెస్సియాకు సంబంధించిన ప్రవచనము (ఆది 3:15) తనకు పుట్టిన కుమారుని ద్వారా నెరవేరిందని ఆమె తలంచెను. ఆమె కుమారుడే వాగ్దానము చేయబడిన "మెస్సియా" అని ఆమె అనుకొంది.

తరువాత జరిగిన సంఘటనలు -కయీను చేసిన నేరము, లెమెకు చేసిన నేరము, జీవితకాలము లేక ఆయుష్షు తరిగిపోవుట, మరియు దుర్మార్గము పెరిగిపోవుట వంటి సంఘటలన్నియు, ఆది 3లో పేర్కొనబడిన శాపము యొక్క నెరవేర్పైయున్నది. అయినప్పటికి పూర్తిగా నిరీక్షణను కోల్పోయే పరిస్థితి కాదు. నిరీక్షణ ఉన్నది.

-ఏప్రిల్ 16, సబ్బాతు దినమున ఈ పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం ఏప్రిల్ 10

## కయీను మరియు హేబెలు

**ఆది 4:1,2 చదువుడి. ఇద్దరు మగ పిల్లల జన్మను గూర్చి ఈ వాక్యాల ద్వారా మనమేమి నేర్చుకోగలము?**

..............................................................................................

ఆదాము ఏదెను వనము నుండి బహిష్కరింపబడిన తరువాత జరిగిన మొదటి సంఘటన – ఒక జన్మను గురించి బైబిలులో వ్రాయబడినది. ఆది 4:1లో వ్రాయబడిన హీబ్రూ పదము "యావెహ్" "యెహోవా" అనగా ఒక "మనుష్యుడు" అనే భావము కలిగియున్నట్లు ఆ వాక్యమును అక్షరాలా తర్జుమా చేసిన యెడల అర్ధమవుతుంది. నేనొక మనుష్యుని, యెహోవానే సంపాదించుకొంటిని" అని హవ్వ పలికినది. దానిని అంతర్జాతీయ బైబిలు తర్జుమాలో "నేను జన్మనిచ్చినది ఒక మగ పిల్లవాడైన యెహోవానే" అనే అర్ధాన్నిస్తుంది.

ఈ అక్షరార్ధమైన తర్జుమాలో హవ్వ 3:15లోని మెస్సియా గూర్చిన ప్రవచనమును జ్ఞాపకము చేసుకొని, ఆమె తన రక్షకుడైన ప్రభువునకు జన్మనిచ్చినట్లు నమ్మియున్నది. ఆదాము మరియు హవ్వ ఆ వాగ్దానమును మొదట వినినప్పుడు అది త్వరితముగా నెరవేరాలని ఎదురుచూసారు. వారికి మొదటగా జన్మించిన కుమారుడే బహుశః వాగ్దానము చేయబడిన విమోచకుడైయుంటాడనే తలంపుతో ఎంతో ఆనందముగా ఆ మగ బిడ్డను స్వాగతించారు" –ఎలెన్ జివైట్, యుగయుగాల కోరిక, పుట 31.

ఒక విధముగా చూస్తే కయీను ఆ వృత్తాంతమంతటిలో ప్రధాన పాత్రను ఆక్రమించుకున్నాడు. అతడు మొదటగా పుట్టిన ఒక కుమారుడే కాకుండా అతని తల్లిదండ్రులు అతనిని "ఆరాధించినంతగా చూసారు. మరియు ఆ అధ్యాయములో ఈ ఒక్క సహోదరుని గూర్చే మాట్లాడుచున్నది. హవ్వ ఎంతో ఉత్సాహముతో కయీను జన్మను గూర్చి మాట్లాడుచుండగా హేబెలు గూర్చి ఆమె మాట్లాడినట్లు వాక్యాలలో ఎక్కడ కనిపించుట లేదు. హేబెలు విషయమై గ్రంథకర్త "ఆమె మరల కుమారుని" కనెను అని మాత్రమే వ్రాసాడు (ఆది 4:2).

కయీను అనే పేరు హీబ్రూ భాషలో క్రియాపదమైన "క్వనహ్" నుండి పుట్టినది అనగా "సంపాదించుకొనుట" అనే అర్ధము కలిగియుంది. అతి విలువైనది మరియు శక్తివంతమైన సంపదగా భావించుట చూస్తున్నాము. అదేవిధముగా హీబ్రూ పేరైన "హేబెల్"ను అనగా ఆవిరి (కీర్త 62:9) లేక జీవవాయువు (కీర్త 144:4) అనే అర్ధముతో పాటు "పట్టు దొరకని" శూన్యత పదార్ధము లేనటువంటి అనే భావములు "హేబెలు" పేరుకు వున్నది. "శూన్యత" అనే భావమునిచ్చే వ్యర్ధము (పేనిటి) అనే పదము ప్రసంగి పుస్తకములో అనేక మారులు వాడబడినది. ఇన్ని భావములు హేబెలు పేరుకున్నను, మనము చూచినచో ఆదామవ్వలకు హేబెలు మీదకన్నా వారి దృష్టి మరియు నిరీక్షణ అంతయు కయీను మీదే ఉంది. కయీనే వాగ్దానము చేయబడిన మెస్సియా అని వారు నమ్మారు. కాబట్టి అతని మీదే వారి నమ్మకము పెట్టుకున్నారు.

**నిజముగా హేబెలు జీవితములో చేసిన ఏ కార్యములు మనము పరిగణలోనికి తీసుకొవలసియున్నాము. ఏది ఉపయోగమో, ఏదో కాదో ఈ రెండింటి మధ్య ఉన్న తేడాను తెలుసుకొనుట ఎందుకంత ప్రాముఖ్యము?**

**సోమవారం** **ఏప్రిల్ 11**

## రెండు అర్పణములు

కయీను మరియు హేబెలు మధ్య వున్న తేడాలు వారి పేర్లలో కనిపిస్తున్నట్లు వాళ్ళ

వ్యక్తిత్వాల మీద మరియు వారి వృత్తుల మీద కూడా కనిపించాయి. కయీను భూమిని సేద్యపరచువాడు (ఆది 4:2). ఆ వృత్తిలో శారీరకముగా కష్టపడి పనిచేయవలసియున్నది. హేబెలు గొఱ్ఱెల కాపరి (ఆది 4:2) ఆ వృత్తిలో శీఘ్రముగా గ్రహించగలిగే శక్తి ఉండాలి మరియు కరుణ చూపేవాడై యుండాలి.

“కయీను పొలములో పంటను పండించేవాడు. హేబెలు గొఱ్ఱెలను మేపి కాపరియైయున్నాడు. ఈ రెండు వృత్తులను బట్టి వారు దేవునికి తెచ్చిన అర్పణలు వేర్వేరుగా ఉన్నవి. వారి మానసిక స్థితిని దేవునికి తెచ్చిన అర్పణ యెడల వారికున్న వైఖరిని సూచిస్తున్నవి. కయీను తాను పండించే పంటను సమకూర్చుకోవాలని యోచిస్తే, హేబెలు తాను పొందిన దానిని జాగ్రత్తగా సంరక్షించాలి” అనే తత్వమును చూపించేవాడు.

**ఆది 4:1-5 మరియు హెబ్రీ 11:4 చదువుడి. దేవుడెందుచేత హేబెలు అర్పణను అంగీకరించి, కయీను అర్పణను తిరస్కరించెను? ఇక్కడేమి జరిగినదో ఎట్లు అర్థము చేసుకోగలము?**

..............................................................................................................

రక్తము చిందింపబడకుండా పాపమునకు పరిహారము చెల్లించబడదు. (క్షమాపణ దొరకదు) అయితే వారు కయీను హేబెలు పాప పరిహారార్థమైన క్రీస్తు యొక్క రక్తము మీద వారి విశ్వాసమును కనుపర్చవలసియున్నారు. అందుకు చిహ్నముగా వారి మందలో నుండి తొలి యీత గొఱ్ఱెను బలి అర్పించుటకు తీసుకొని వెళ్ళవలసియున్నారు. అది కాకుండా భూ ఫలములో నుండి ప్రథమ ఫలములను కృతజ్ఞత కానుకగా దేవునికి అర్పించవలసియున్నది. ఎలెన్ జి వైట్ పితరులు మరియు ప్రవక్తలు, పుట 71.

హేబెలు దేవుని యొక్క సూచనల మేరకు సమ్మతించు కొన్ని భూఫలములను అర్పించి వాటితో పాటు తన మందలో నుండి తొలి చూలున పుట్టిన వాటిలో క్రొవ్విన గొఱ్ఱె పిల్లను దహనబలిగా అర్పించెను. కయీను అలా చేయక అశ్రద్ధతో కేవలము తన భూఫలాలనుండి కొన్ని ఫలములు అర్పణగా తెచ్చి దేవుని యెడల అవిధేయత చూపాడు. అదే సమయములో అతని సోదరుడైన హేబెలు దేవుని మాటకు విధేయత చూపించాడు. ఈ వృత్తాంతము ఒక మాదిరిగా చెప్పబడుచు విశ్వాసము ద్వారా రక్షణ అంటే ఏమిటో చూపించుటకు హేబెలు యొక్క వైఖరి ఒక శ్రేష్ఠమైన మాదిరిగా చూపించబడుచున్నది. హేబెలు కృతజ్ఞత అర్పణలతో పాటు రక్తము చిందించే బల్యర్పణ కూడా అర్పించాడు. ఇది విశ్వాసమునకు గురుతు. కయీను కేవలం భూఫలములనుండే అర్పణ అర్పించాడు. రక్తము చిందించే బలి యర్పణ అర్పించలేదు. అది క్రియల ద్వారా రక్షణ పొందాలనే ప్రయత్నమునకు మాదిరిగా నిలిచినది.

ఈ అర్పణలకు ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంటుంది గాని వాటంతట వాటిలో మంత్ర శక్తికి సంబంధించిన విలువ ఏమియు లేదు. ఇవి ఎల్లప్పుడు గురుతులు చిహ్నములైయుండి పాపులకు సంరక్షణతో పాటు విమోచనను కూడా అనుగ్రహించిన దేవునివైపు అవి చూపించుచున్నవి.

**మీకా 6:7 మరియు యెష 1:11 చదువుడి. ఈ వాక్యములలో ఉన్న నియమములను మనము ఏవిధముగా తీసుకోవాలి. మరియు వాటిని మన జీవితములకు ఎట్లు అన్వయించుకోవాలి? వాటిని మన ఆరాధనకు ఏవిధముగా ఉపయోగించుకోవాలి?**

ఆలోచించుడి.

మంగళవారం ఏప్రిల్ 12

## నేరము

**ఆది 4:3-8 చదువుడి. కయీను తన తమ్ముని చంపుటకు గల కారణము ఏమిటి? 1యోహాను 3:12 చదువుడి.**

.....................................................................................................

కయీను రెండు విధాలుగా స్పందించాడు.

"కయీనును అతని యర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు. కాబట్టి "కయీనుకు మిక్కిలి కోపము వచ్చి అతడు తన ముఖము చిన్నబుచ్చుకొనెను" (ఆది 4:5).

కయీను యొక్క కోపము దేవుని మీద మరియు హేబెలు మీదవున్నట్లు కనిపిస్తుంది. దేవుని వలన అతనికి అన్యాయము జరిగిందని ఆయన మీద మరియు తన సహోదరుడైన హేబెలు అంటే అసూయ కాబట్టి అతని మీద కోపము పెంచుకున్నాడు. దేని నిమిత్తము అసూయపడుతున్నాడు? హేబెలు అర్పించిన అర్పణ గురించేనా? ఇక్కడ సూచించబడిన కొన్ని వాక్యాలలో తెలియపర్చిన కారణములకన్నా తెర వెనుక కారణాలు చాలానే ఉన్నవి. కారణాలు ఏమైనప్పటికి అతని అర్పణను దేవుడు అంగీకరించలేదు కాబట్టి కయీను తిరస్కార భావముతో కృంగిపోయి వున్నాడు.

కయీనును బాధ పెడుతున్న ఆ రెండు కారణములను బట్టి అతనిని దేవుడు రెండు ప్రశ్నలు వేసినట్లు ఆది 4:6 చూపించుచున్నది. దేవుడు కయీనును నిందించుట లేదు. ఆ విషయాన్ని ముందుగా మనము గమనించాలి. ఆదామును ప్రశ్నించినట్టుగానే కయీనును కూడా దేవుడు ప్రశ్నించాడు. దేవునికి విషయ పరిజ్ఞానములేక వారిని ప్రశ్నించలేదు గాని కయీను తనవైపు తాను ఒకసారి చూసుకొని, తాను ఆ స్థితిలో ఉండుటకు కారణమేమై ఉంటుందా అని అర్ధము చేసుకొనవలసియున్నది. తన ప్రజలు బహిరంగముగానే ఆయనను తిరస్కరించి ఓడించినను, పాపములో పతనమైపోయిన వారి యెడల వెల చెల్లించి వారిని విమోచించాలని దేవుడు ఎల్లవేళలా కనిపెట్టుకొనియుంటాడు. కయీనును దేవుడు కొన్ని ప్రశ్నలు అడిగి అటు తరువాత అతనికి కొన్ని సలహాలిచ్చాడు.

మొదటగా కయీను సత్క్రియ చేయుట అనగా సక్రమమైన మార్గములో నడచుటకు నేర్చుకొనాలి. అతడు మారుమనస్సు పొందుటకు అదొక ఆహ్వానమైయుంది. తరువాత అతడు తనవైఖరిని మార్చుకొనవలసియుందని దేవుడు చెప్పెను. అప్పుడు కయీనును అంగీకరిస్తానని దేవుడు వాగ్దానము చేసెను. ఇంకొక విధముగా చెప్పాలంటే దేవుని యొక్క నియమముల ప్రకారము అతడు చేసినపుడు మాత్రమే అతడు అంగీకరింపబడును కాని కయీను తన సొంత నిర్ణయాల ప్రకారము దేవునిని ఒప్పించలేడని దాని అర్ధమైయున్నది. "నీవు సత్క్రియ చేసిన యెడల తలనెత్తుకొనవా? సత్క్రియ చేయని యెడల వాకిట పాపము పొంచియుండును. నీ యెడల దానికి వాంఛ కలుగును. నీవు దానిని ఏలుదువనెను" (ఆది4:7).

ఇక్కడ పాపములో పడిపోవడానికి మూల కారణమును దేవుడు తన సలహా ద్వారా

బయలుపర్చియున్నాడు. పాపమునకు మూల కారణము కయీనులోనే ఉంది. కయీను వెళ్ళవలసిన సరియైన మార్గమును దేవుడతనికి సూచించుచున్నాడు.

వాకిట పొంచియున్న పాపము యెడల ఉండవలసిన వైఖరిని గూర్చి దేవుడు తన రెండవ సలహాను ఇచ్చాడు. "నీ యెడల దానికి (పాపమునకు) వాంఛకలుగును" . అయితే నీవు దానికి (పాపానికి) బానిసవు కాకూడదు. నీవు దానిని వశపర్చుకోవాలి లేక దాని ఏలుదువు (నీ అధికారము చూపించాలి) అని దేవుడు చెప్పెను. ఇదే విషయమును యాకోబు తన పత్రికలో వివరించాడు.

"ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును" (యాకోబు 1:14).

పాపమునకు క్షమాపణ లభించునని సువార్త మనకు బోధించుటయే గాక, దాని మీద విజయము సాధించుటకు అవసరమైన శక్తిని దేవుడు అనుగ్రహిస్తాడని (1కొరింథి 10:13 చూడుడి) కూడా చెప్పుచున్నది. చివరిగా కయీను చేసిన పాపమును బట్టి నిందించుటకు ఎవరు కారణము కాదు గాని అతడే దానికి కారకుడై యున్నాడు. అతడు తనను తాను నిందించుకొనవలసియుంది. మన యెడల కూడా అదే సూత్రము వర్తిస్తుంది కదా?

**ఈ విచారకరమైన వృత్తాంతము ద్వారా స్వేచ్ఛా చిత్తమును గూర్చి ఏమి బోధిస్తున్నది? మనము దేవునికి విధేయత చూపించాలని ఆయన మనలను ఎందుకు బలవంతము చేయడు?**

బుధవారం ఏప్రిల్ 13

## కయీనుకు పడిన శిక్ష

**ఆది 4:9-16 చదువుడి. దేవుడు నీ తమ్ముడైన హేబెలు ఎక్కడున్నాడు? అని ఎందుకు ప్రశ్నించెను? "భూమి మీద కయీను దేశ ద్రిమ్మరివలె పారిపోతూ" జీవించుటకు అతని పాపానికి మధ్య గల సంబంధమేమిటి? (ఆది 4:10).**

..........................................................................................

ఏదెనులో దేవుడు ఆదామును ప్రశ్నించినట్లే కయీనును కూడా దేవుడు ప్రశ్నించాడు. "నీవు ఎక్కడున్నావు? అనే ప్రశ్న మరొకసారి ప్రతిధ్వనించుచుండగ అది ఏదెనులో జరిగిన పాపమునకు మరియు ఇప్పుడు ఇక్కడ జరిగిన పాపమునకు మధ్యనున్న సంబంధమును గుర్తు చేస్తుంది. మొదట ఆదాము చేసిన పాపము యొక్క ఫలితముగా తరువాత కయీను యొక్క పాపము సంభవించినది.

కయీను తాను చేసిన పాపమును గుర్తించకపోగా దానిని గురించి తెలియనట్లు బొంకెను. అయితే ఆదాము తాను చేసిన పాపమునకు కారణము వేరేవారని చెప్పుటకు ప్రయత్నించాడు గాని పాపము చేయలేదని బొంకలేదు. కయీను అయితే దేవుని బహిరంగముగా తిరస్కరించినట్లు అలక్ష్యముగా తాను చేసిన పాపమును గూర్చి ప్రవర్తించెను. "నీవు ఏమి చేసితివి" అని దేవుడు కయీనును మూడవ ప్రశ్న వేసినపుడు దేవుడు ఇక కయీను యొక్క జవాబు కొరకు వేచియుండకుండా "కయీను చిందించిన హేబెలు రక్తము యొక్క స్వరము నేలలో నుండి ఆయనకు వినిపించిందని దేవుడు చెప్పెను" (ఆది 4:10).

ఆ రక్తము యొక్క ప్రతిబింబమును బట్టి అక్కడ జరిగిన హత్యను గూర్చి దేవునికి పూర్తిగా తెలుసనియు, ఆయన దానికి తగినట్లు జవాబిస్తాడని దాని యొక్క భావమైయుంది. ఆదాము పాపములో పడినపుడు అతనికేమి సంభవిస్తుందని చెప్పెనో అనగా అతడు నేల నుండి తీయబడిన వాడు కావున తిరిగి మన్నై పోతాడని చెప్పినట్లు హేబెలు ఇప్పుడు నేలపైకి చేరియున్నాడు. (ఆది 3:19 చూడుడి).

**ఆది 4:14 చదువుడి. "నీకను దృష్టి నుండి నేను దాగుకొని యుందును" అని కయీను పలికిన మాటల యొక్క ప్రాధాన్యత ఏమిటి?**

.............................................................................................

హేబెలు రక్తము నేలమీద చిందించబడెను గనుక భూమి మరొకసారి శపింపబడెను (ఆది 4:12) కయీను యొక్క చర్యల వలన అతడు దేవునికి దూరముగా శరణాగతుడుగా దేశ దిమ్మరిగా తిరగవలసియుందనే శిక్ష విధించబడెను. ఎప్పుడైతే దేవుడు విధించిన శిక్షను గూర్చి విన్నాడో అప్పుడు కయీను దేవుని సన్నిధికున్న ప్రాముఖ్యతను గూర్చి అతడు గుర్తించాడు. దేవుని సన్నిధి అతనికి లేనియెడల అతని ప్రాణానికి ముప్పు పొంచియుందని భయపడ్డాడు. ప్రయత్నపూర్వకముగా మరియు ఘోరముగా తన తమ్ముని చంపిన తరువాత కయీను దేవుని సన్నిధిలోనుండి వెళ్ళిపోయిన తరువాత కూడా దేవుడు అతని యెడల కృప చూపెను. అతనికి దేవుడు ఒక రకమైన సంరక్షణ అనుగ్రహించెను. దేవుడు అతనికి ఒక గురుతు పెట్టెను. (ఆది 4:15) ఆ గురుతు ఏమైయున్నదో మనకు వివరించబడలేదు గాని కయీనుకు దేవుని కృప ద్వారా లభించిన గురుతైయుంది.

**"నీ సన్నిధి నుండి దాచియుంచుము" (ఆది 4:14). దేవుని సన్నిధి నుండి దాచబడినది ఏమిటి? ఎవరికైనా అది ఘోరమైన పరిస్థితే. పాపులముగా ఆ పరిస్థితి నుండి తప్పించుకొను ఏకైక మార్గమేమి?**

గురువారం ఏప్రిల్ 14

## మానవుని యొక్క దుర్మార్గము

**ఆది 4:17-24 చదువుడి. కయీను వారసత్వమేమి? మానవ జాతి చూపే దుర్మార్గమునకు కయీను యొక్క నేరము ఏవిధముగా మార్గము తెరచెను?**

కయీను యొక్క ముదిమనుమడు లెమెకు, తాను చేసిన నేరము యొక్క సందర్భమును కయీను చేసిన నేరము వంటిదని చూపించుచున్నాడు. కయీను చేసిన నేరమునకు మరియు లెమెకు చేసిన నేరమునకు మధ్యనున్న పోలిక జ్ఞాన బోధకు సహాయపడుతుంది. కయీను చేసిన ఒకే నేరము విషయమై (వ్రాయబడిన ప్రకారము) నిశబ్దముగా వుంటే లెమెకు మాత్రము అతడు చేసిన నేరము విషయమై ఒక పాట రూపములో డంబములు కొట్టుకొనుచున్నాడు (ఆది 4:23,24). కయీను అయితే దేవుని కృప కొరకు ప్రాధేయపడినట్లు వాక్యములో ఉన్నది. లెమెకు ఆ విధముగా చేయలేదు. కయీనును ఎవరైనా శిక్షస్తే ఏడు మార్లు అతన్ని దేవుడు శిక్షించును. మరియు తన విషయము అయితే అతనిని శిక్షించినవాడు 77 సార్లు దేవుని చేత శిక్ష పొందును. అది లెమెకు తన నేరమును గూర్చి తెలిసినవాడై

మాట్లాడుచున్నాడు.

కయీను ఏక పత్నీవ్రతుడు (ఒక్క స్త్రీనే పెండ్లాడు) (ఆది 4:17).లెమెకు ఇద్దరు భార్యలను పెండ్లి చేసుకొని బహు భార్యత్వమును ప్రవేశపెట్టెను. (ఆది 4:19) ఈ విధముగా దుర్మార్గమును పెంచి పోషించుట వలన కయీను తరువాత వచ్చిన తరముల వారు ఖచ్చితముగా చెడిపోవుటకు ఆస్కారము ఎక్కువైనది.

కయీను కుటుంబములో ఏర్పడిన ఈ పాపపు మార్గమునకు విరుద్దముగ ఇంకొక మార్గమును చేయుట కొరకు ఒక నూతన సంఘటన చోటు చేసుకున్నట్లు బైబిలు స్పష్టముగా వివరించుచున్నది. ఆదాము మరల తన భార్యను కూడినప్పుడు మరొక కుమారుడు వారికి పుట్టెను (ఆది 4:25). అందుకు హవ్వ హేబెలుకు బదులు మరొక సంతానమును దేవుడు నియమించెననుకొని అతనికి షేతు అను పేరు పెట్టెను.

చరిత్ర ప్రకారము హేబెలు తరువాత షేతు వచ్చును. షేతు అనే పదము హీబ్రూ క్రియాపదమైన "అస్‌హిత్" కలుగజేసెదను (ఆది 3:15) నుండి పుట్టినది. అది మెస్సియా ప్రవచనమును పరిచయము చేయుటకు వాడబడిన పదము. మెస్సియాకు సంబంధించిన సంతానము షేతు వంశ క్రమము నుండి వచ్చుటకు మార్గము వేయబడెను. అందువలననే షేతు వంశావళి నుండి మెస్సియా రాబోవుచున్నాడని పేర్కొనుచున్నది. (ఆది 5:3) మెస్సియా వంశావళిలో షేతుతో పాటు హనోకు(ఆది 5:21) మెతూషెల, నోవహు వంశావళి ముగిసినది (ఆది 6:8). "దేవుని కుమారులు" (ఆది 6:2) అనే పద బంధము దేవుని యొక్క స్వరూపమును కాపాడుకుంటూ వచ్చిన షేతు వంశావళిని సూచిస్తుంది. (ఆది 5:1,4) మరొక ప్రక్క 'నరుల కుమార్తెలు' (ఆది 6:2) అనగా దేవుని స్వరూపము కాకుండా మనుష్యుల స్వభావము కలిగిన వారుగా మనుష్యుల కుమార్తెలయొక్క ప్రభావము క్రింద ఉండి వారిలో నుండి వారి బాధ్యతలను ఎంచుకొనిరి (ఆది 6:2). ఆవిధముగా చేయుట వలన మానవ జాతి తప్పుడు దిశగా పయనించుటకు మార్గము ఏర్పడింది.

**ఆది 6:1-5 చదువుడి. పాపమునకున్న బలమైన చెడుతనమును గూర్చి శక్తివంతమైన సాక్ష్యము ఇక్కడ కనిపించుచున్నది. మన జీవితాలలో నుండి దేవుని యొక్క శక్తితో పాపమును తుడిచివేయుటకు శేషములేకుండా నాశనము చేయుటకు మనము చేయవలసినదంతా ఎందుకు చేయవలసియున్నాము?**

**శుక్రవారం** **ఏప్రిల్ 15**

## అదనపు అధ్యయనము

హనోకు దేవునితో నడిచెను "(ఆది 5:22,24) అనే పదజాలమునకు అర్ధము బహు సన్నిహితముగాను మరియు అను దినము దేవునితో సహవాసములో నడచెనని భావమునిస్తున్నది. హనోకు దేవునితో కలిగియున్న వ్యక్తిగత బాంధవ్యము ఎంతో ప్రత్యేకించబడినది కాబట్టి దేవుడతనిని తీసుకొని పోయెను (ఆది 5:24). ఆదాము వంశావళిలో ఆఖరి సన్నివేశము చాలా ప్రత్యేకమైనది అయినను దేవునితో నడిచిన ఏ వ్యక్తియైనను అతని యొక్క మరణము తరువాత వెనువెంటనే పరదైసులోనికి (పరలోకమునకు) వెళ్తాడనుటకు ఇది ఒక ఉదాహరణ మాత్రము కాదు. గమనించండి.

నోవహు కూడా దేవునితో నడిచిన వాడే (ఆది 6:9) అయితే ఆయన అందరు మానవులవలెనే చివరికి ఆదాము మరియు మెతూషెలతో సహితము ఆయన కూడా మరణించెను. హనోకునకు అనుగ్రహించబడిన ఆ ప్రత్యేకమైన కృపకు ఎటువంటి కారణము బైబిలులో వివరించుటలేదు. "హనోకునకు దేవుడు బయలుపర్చిన విషయాలను మరియు ఆయన వర్తమానాలను వినుట కొరకు ఆశతో ఎదురుచూచేవారు. ఆయన ప్రార్ధనల కొరకు ఆశ చూపించేవారు. ఎందరైతే దేవుని యొక్క హెచ్చరికలతో కూడిన వర్తమానములను వినాలని ఆశ పడేవారో అటువంటి వారికి ఆయన బహిరంగముగా దేవుని వాక్యమును ప్రకటించేవాడు. ఆయన బోధనలు కేవలం షేతు యొక్క వంశావళికి చెందిన జనాంగమునకు మాత్రమే కాకుండా దేవుని కనుదృష్టి నుండి దూరముగా పారిపోయిన కయీను దేశ ద్రిమ్మరిగా తిరిగిన ప్రాంతమందంతట కయీను సంతానమంతటికిని దేవుని వాక్యమును ప్రకటించేవాడు "ఆదాము మొదలుకొని యేడవ వాడైన హనోకు కూడ వీరిని గూర్చి ప్రవచించి యిట్లనెను. ఇదిగో అందరికిని తీర్పు తీర్చుటకును వారిలో భక్తిహీనులందరును భక్తిహీనముగా చేసిన వారి భక్తిహీన క్రియలన్నిటిని గూర్చియు, భక్తి హీనులైన పాపులు తనకు విరోధముగా చెప్పిన కఠినమైన మాటలన్నిటిని గూర్చియు, వారిని ఒప్పించుటకును, ప్రభువు తన వేవేల పరిశుద్ధుల పరివారముతో వచ్చెను (యూదా 14,15)–ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుట 86.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. కయీను తన సహోదరుని ఎందుకు చంపెను? ఎలివిజల్ ఈ క్రింద విధముగా వ్రాసాడు. "అతడు ఎందుకావిధంగా చేసెను? బహుశ అతడు ఒక్కడే ఉండాలనుకొనియుండవచ్చును. ఒకే కుమారుడగుట చేత తన తల్లిదండ్రులు మరణించిన తరువాత అతడొక్కడే జీవిస్తాడు. ఒక్కడే దేవునివలె మరియు పరిస్థితులు అనుకూలిస్తే దేవుని స్థానములో అతడొక్కడే జీవించవచ్చుననే ఉద్దేశము అతడు కలిగియుండవచ్చును. దేవుడుగా ఉండుటకు కయీను హత్య చేస్తాడు. ఏ మనిషైనా తనను తానే దేవుని అనుకొనే వాడు ఇతర మనుష్యులను హత్య చేసాడు" దేవుని యొక్క వర్తమానికులు : బైబిలు సంబంధించిన చిత్రములు మరియు కథనములు (న్యూయార్కు : రాండమ్ హౌజ్ 1976) పుట 58. మనము హత్య చేయకపోయినను, కయీను యొక్క వైఖరిని కలిగియుండకుండునట్లు మనమెట్లు జాగ్రత్తగా ఉండగలము?
2. జలప్రళయమునకు ముందు జీవించిన వారి వయస్సుతో (ఆది 5) పితరుల యొక్క వయస్సును పోల్చి చూడుడి. మానవుల యొక్క ఆయుష్షు తగ్గిపోవడానికి కారణమును మీరెట్లు వివరించగలరు? నవీన కాలములో డార్విన్ ప్రబోధించిన ఉన్నత స్థితికి లోకము, మానవులు పరిణామము చెందుచున్నారనే బోధకు ఆయుష్షు తగ్గిపోవడాన్ని ఎట్లు సమర్ధించుకుంటారు?

❄❄❄